జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 22-4-2025 

కరీంనగర్ : వ్యవసాయరంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. పంటలు సాగుపై ఇప్పటికే ప్రభుత్వాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నాయి.దీనికి తోడు రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సంక్షేమ పథకాలు,విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, తదితర అంశాలను సులభతరం చేసేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఆధార్ కార్డు మాదిరిగా రైతుల కు భూధార్ కార్డులతో గుర్తింపు ఇవ్వనున్నారు. అన్నదాతకు సంబంధించిన భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య(యూనిక్ కోడ్) కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.భూదార్ కార్డు జారీ కోసం కేంద్ర ప్రభుత్వ అధికారులు తాజాగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి రైతులకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూనిక్‌కోడ్‌ను ప్రతిష్ఠాత్మకం గా భావించాలని, రైతులకు సంబంధించిన సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.




# సాగుకు సాంకేతిక ఊతం

- ఆధార్‌కార్డు మాదిరిగానే రైతులకు భూధార్‌కార్డు - 14 అంకెలతో యూనిక్ కోడ్- భూయజమాన్య హక్కులపై పారదర్శకత
- జిల్లాలో 2.81లక్షల మంది రైతుల వివరాల నమోదుకు సన్నాహాలు - వ్యవసాయశాఖ అధికారులకు శిక్షణ తరగతులు - వారంలో క్షేత్రస్థాయికి ఏఈవోలు

## పెండింగ్ భూ సమస్యలకు
# భూభారతితో మోక్షం

- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ - 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం




కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):

ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు.

మిగతా 4లో...

## ప్రణాళిక బద్ధంగా యువ వికాసం
# లక్ష్యాల కేటాయింపు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు
- రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

3 లో..



## ఛలో వరంగల్ సభలో మన సత్తా చాటుదాం

**-రజతోత్సవ సభకు బారీ సంఖ్యలో తరలి వెళ్లాలని**

**-కొనరావుపేట మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో చల్మెడ**

**కోనరావుపేట: ఏప్రిల్.21(ప్రజాజ్యోతి):** వరంగల్ సభలో మన సత్తా చాటుదామని, ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లోజరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు



సోజుకోనరావుపేటమండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారని ఈ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలనీ అన్నారు బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు గడిచి 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామ గ్రామాన 27వ తారీకు రోజున బిఆర్ఎస్ జెండా ఎగురవేసి వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు అనంతరం మండల నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో మండల ముఖ్య నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి సెస్ వైస్ చైర్మన్ తిరుపతి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య సింగిల్ విండో చైర్మన్లు బండ నరసయ్య రామ్మోహన్ వైస్ చైర్మన్ భూమిరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**250 గజాల ఇంటి స్థలం కేటాయింపు చేయాలి**

**నెలకు రూ. 25,000 పెన్షన్ మంజూరు చేయాలి**

**జమ్మికుంట, ఏప్రిల్21 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో తెలంగాణ ఫోరమ్ ఉద్యమకారులు ప్లీనరి సమావేశం సీతాఫల్ మండి




జీహెచ్ సీ పంక్షన్ హాల్ నిర్వహించారు.. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, అలాగే ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించి, నెలకు రూ. 25,000 పెన్షన్ మంజూరు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా రుణాలు అందించాలని ఆయన అన్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు..ఉద్యమకారులను గత ప్రభుత్వము విశ్వరించడము జరిగిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఉద్యమకారులకు ఇచ్చినహామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షులు పొట్టల మల్లేష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, ఇల్లందకుంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే రమేష్ రెడ్డి, కొడెం రాజు, గురు కుంట్ల సాంబయ్య, దుర్గయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**-నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పన**

**-ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 21:** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,




అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం , లాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఎంపిపిఎస్ పాఠశాల, సుల్తాన్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సాపూర్ గ్రామంలో ఎంపిపిఎస్ ,ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలిగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు చేపట్టిన డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. లాలపల్లి గ్రామంలో చివరి దశకు చేరుకున్న కాంపౌండ్ వాల్ పనులు పూర్తి చేయాలని, పాఠశాలకు పెయింటింగ్ పనులు సైతం ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.

వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాలలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తాన్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు వావిలాల సంధ్యా రెడ్డి ను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. అక్కడ పూర్తి చేసుకున్న డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. నర్సాపూర్ గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఫ్లోరింగ్, విద్యుత్ పనులు, పేయింటింగ్ పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు, నర్సాపూర్ గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంటలు పచ్చి మీద ఉన్నప్పుడు కోతలు చేయవద్దని అవగాహన కల్పించాలని అన్నారు. అంతకు ముందు ఎలిగేడు



రైతు వేదిక వద్ద భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్, ఎంపీడీవో భాస్కర రావు, మండల పంచాయతీ అధికారి కిరణ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని , ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** రామగుండం కార్పొరేషన్ జనగామ గ్రామంలో సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది.సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై ఆర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో సింగరేణి ఉద్యోగుల కాలనీలలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సుమారు రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ పనులను నిర్మాణ దశలో ఉన్నాయని మరి కొన్ని నెలలలో ప్రారంభిస్తామన్నారు.సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు ప్రతి ఇంటికి సురక్షిత నీటిని అందిస్తామన్నారు.ప్రస్తుతం సింగరేణి లోనే మెదటిసారిగా అతిపెద్ద ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ ను గోదావరిఖనిలో నిర్మించటం గొప్ప విషయమన్నారు.ఇందుకు సింగరేణి యాజమాన్యాన్ని అభినందించారు.ఇది పూర్తి అయితే ఆర్జీ.1,2,3 సెంటినరి కాలని వరకు ఉన్న సింగరేణి కాలనిలకు సురక్షిత మంచి నీరు అందుతుందన్నారు.గోదావరిఖనితో పాటు చుట్టూ ఉన్న గ్రామల అభివృద్దే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలని చేప పట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.సింగరేణి ప్రాభావిత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా సుమారు రూ.15 లక్షల సింగరేణి నిధులతో దోభి ఘాట్,శౌచాలయం,వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్,బోర్‌వెల్ ను ప్రారంభించారు.సింగరేణి నిధుల వినియోగం ద్వారా గ్రామాలలో అవసరమైన మౌలిక



సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే నిజమైన రాష్ట్ర అభివృద్ధి అని,సింగరేణి వంటి ప్రభుత్వరంగ సంస్థలు తమ సామాజిక బాధ్యతలలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. తర్వాత సింగరేణి సి.ఎస్.ఆర్ నిదులతో సుమారు రూ.15 లక్షలతో ఐ.కే.పి సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు.రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసి గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి,డిజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు,ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు,డి.జిఎం ఫారెస్ట్‌కర్ణ,ఎస్.సిసివిల్‌వరప్రసాద్,డివైఎస్సిసివిల్‌వసంత్‌కుమార్, నాయకులుమహంకాళీస్వామీ,ముస్తఫా,పొలసానిశ్రీనివాస్,పెండ్యాలమహేష్,జనగామశివ,జనగామసాయిలు,నారయణ,శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు
- రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 21 : రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామాలకు లక్ష్యాల కేటాయింపు ప్రక్రియ




ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బ్యాంకర్లు రాజీవ్ వివో వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనర్హుల దరఖాస్తులను తిరస్కరించిన తర్వాత ఆమోదయోగ్యమైన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యువ వికాసం యూనిట్ తుది లక్ష్యాల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. ఏప్రిల్ 23 లోపు బ్యాంకర్లు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా దరఖాస్తులను పరిశీలించి సిబిల్ స్కోర్ , గతంలో ఎన్.పి.ఏ ఉందా వంటి ప్రమాణాలు పరిశీలించి అనర్హుల దరఖాస్తులు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ, 2 లక్షల వరకు 80% సబ్సిడీ, 4 లక్షల వరకు 70% సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండలాల వారిగా, మున్సిపాలిటీలలో ప్రత్యేక బృందాలను బ్యాంకర్లతో కలిసి ఏర్పాటు చేసి స్క్రూటిని చేయాలని , అర్హుల జాబితాను కేటగిరీల వారీగా ఎంపిక చేసి జిల్లాకు పంపాలని అన్నారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆమోదంతో తుది జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 30 వరకు మండలం స్థాయిలో విచారణ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి అందించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయో లేవో తహసిల్దార్ పరిశీలించాలని, అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న



యూనిట్, లాభసాటిగా నడిపి ఎందుకు గల అవకాశాలు వంటి అంశాలను ఎంపిడిఓ పరిశీలించాలని అన్నారు. దరఖాస్తుల స్క్రూటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎస్పికి ఘన సన్మానం

రామగుండం ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 21: సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో రామగుండం ఎస్పె జి సంధ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక దళ్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ సేవా సంస్థ ను ఏర్పాటు చేశామని, తద్వారా నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో తమ సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలను చైతన్యం చేసే దిశగా , చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలోని యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోరే మీలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసు వారితో




సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యుడు గూడూరి లవర్ కుమార్, రామగుండం ప్రెస్ క్లబ్ నిర్వాకులు పర్మాల లక్ష్మీనారాయణ, డాక్టర్ నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

పెద్దపల్లిజిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్- 21: జిల్లాలో తెలంగాణ



ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %డ% ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 %డ% మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %డ% ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 286 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 251 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 621 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 562 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొనుగోళ్ల పై డేగ కళ్లతో పర్యవేక్షణ

## సంక్షేమ పథకాలతో రైతుకు మరింత గౌరవం

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.సోమవారం రామగుండం నియోజక వర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి నాలుగో సారి కటింగ్ లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు.వడ్ల సెంటర్లలో ఎలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు.సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు ధైర్యంగా ఉండవచునని,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు.రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు.ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని,గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ.1234 కోట్లు అందించగా అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్ ను రైతులు పొందారని గుర్తు చేశారు.త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు సీజ్

## తహశీల్దార్ రమేష్ బాబు

జమ్మికుంట, ఏప్రిల్21( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం విలాసాగర్



మానేరు వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు. మానేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్లిన తహశీల్దార్ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఎవరికైనా ఇసుక అవసరం ఉన్నట్లయితే ముందస్తుగా దరఖాస్తు చేసుకొని ఇసుకను కొనుగోలు చేయాలని తెలిపారు.. అక్రమంగా ఇసుక రవాణా చేసిన కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న అవుదుర్తి కళ్యాణి, అవుదుర్తి కళ, కనుకుంట్ల మహితతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపిడిఓ రాము, ఇతర అధికారులు ఉన్నారు. **ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన:** గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన:**

గంగాధర మండలం గర్శకుర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ను జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, షుగర్ వ్యాధి ఉన్న వారికి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వారికి అవసరమైన మందులు ప్రతినెలా అందజేయాలని తెలిపారు. అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహార పునరావాస కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. గర్షకుర్తి గ్రామంలోని మహిళలందరికీ ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచిత ఆరోగ్య పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డిపిఓ స్వామి పిహెచ్సి వైద్యులు రాణి, స్వాతి పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ నినాదాలతో ఇంటి నెంబర్లు, వీధి బోర్డులు

**-లోగో ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) :** ఇంటి నెంబర్లు, వీధులకు బోర్డులు లేక చిరునామా విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు శాశ్వత ఇంటి నెంబర్లు, వీధిబోర్డుల ఏర్పాటుకురంగం సిద్ధమైంది. స్వచ్ఛభారత్ లోగోతో, పరిసరాల పరిశుభ్రతను వివరించే నినాదాలతో కూడిన ఈబోర్డులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికిఇంటి నెంబర్లు, వీధిబోర్డుల ఏర్పాటు ప్రక్రియ ఉపయుక్తంగా ఉంటుందనేఆశాభావాని కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛభారత్ నినాదాలు, పన్నుల చెల్లింపు వివరాలతో కూడిన శాశ్విత ఇంటి నెంబర్ బోర్డులు ఏర్పాటు చేసే కాంట్రాక్టును కరీంనగర్ కు చెందిన మారుతి ఇండస్ట్రీస్ వర్కర్స్‌వేల్ఫేర్‌సొసైటీనిర్వహకులుతిప్పారపుఅంజనేయులుకుప్రభుత్వంఅప్పగించింది. పట్టణప్రాంతాలలోఇళ్లకునెంబర్లు,వీధులనుసూచించే బోర్డులు లేకపోవడంతో చిరునామా వెతుక్కోవడం కష్టంగాపరిణమించిందనిసంజయ్ఈసందర్భంగాఅన్నారు. అత్యవసరసేవలకు,ప్రభుత్వప్రభుత్వేతరకార్యక్రమాలఉత్తర,ప్రత్యుత్తరాలకు,పాలనాపరమైనసమాచారం చేరవేతకు ప్రస్తుత ప్రక్రియ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. సామాన్య ప్రజలు సైతం సాంకేతికతను వినియోగిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆహార,వస్తు సామాగ్రి పంపిణీ చేసేసిబ్బందికిఇంటి నెంబర్లు, వీధులను సూచించే బోర్డులు నమయాన్నిఆదా చే య ం డ వే ం కాకుండా, నేరుగా గృహ వినియోగదారుని ఇంటికి చేరుకొనే మార్గాన్ని ఏర్పరుస్తాయని అన్నారు. బోర్డులు ఇంటి యజమానులనుపన్నులచెల్లింపువిషయంలోఅప్రమత్తంచేసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఇంటిపన్నులుసకాలంలోచెల్లించాలని, పరిసరాలనుపరిశుభ్రంగాఉంచుకోవాలని,స్వచ్ఛతెలంగాణకుసహకరించాలని,ప్లాస్టిక్‌వాడకాన్నినిషేదించాలనే సూచలను ఈ బోర్డులపైముద్రించడంజరిగిందన్నారు. ప్రజలువీటినిసద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఈకార్యక్రమానికిఅధికారయంత్రాంగంకూడాపూర్తిగాసహాయ,సహకారాలు అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు రవివర్మ, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎడబోయిన రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



# రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో బాక్స్ టెలిఫోన్లు

**చొప్పదండి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా "ప్రాజెక్ట్ మిత్ర" పేరుతో రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాలలో బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేశారు. ఈ ఫోన్లు ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ) ఆధారంగా పనిచేస్తాయని టెక్నీషియన్ లుతెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, శ్రీనివాస్ ,ప్రమోద్ రాజు, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-బి ఎం ఎస్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక సంక్షేమమును పూర్తిగా విస్మరించిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (తెలంగాణ కన్స్ట్రక్షన్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో జరిగిన బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక శాఖకు మంత్రి లేడని ఎద్దేవా చేశారు. కార్మికశాఖఅధికారుల ఇష్టారాజ్యమైందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు చెందవలసిన నిధులను పక్కదారి పట్టించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికులకు కొత్త రూల్స్ పెట్టి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా బోర్డు నుంచి అందాల్సిన పథకాల రూపాయలు అందట్లేవని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. 15 సంవత్సరాల నుండి కార్మికులకు కనీస వేతనం పెంపుకు నోచుకోవట్లేదని,ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులుసత్యనారాయణ,బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,ప్రదీప్,రాష్ట్రకార్యవర్గసభ్యులు,కరీంనగర్‌జిల్లా ధ్యక్ష,కార్యదర్శులు పసులశ్రావణ్,తోర్తిశ్రీనివాస్,మోగిలిపాలెం తిరుపతి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ జీవన నైపుణ్యం తప్పనిసరి

**వచ్చే విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో "లైఫ్ స్కిల్స్"**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో ,ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థికి జీవన నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే వారు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించగలరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన "జీవన నైపుణ్యం-సవాళ్లు- స్థిరత్వం" కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో జీవన నైపుణ్యంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో విటమిన్ గార్డెన్ ఏర్పాటుచేసి, ఉత్పత్తిని వారి చేతే మార్కెటింగ్ చేయించామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల రకం, విత్తన శుద్ధి, ఎరువులు, పంట రకాలు, కొలతలు అమ్మకంలో మెళకువలు, అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి అనేక భిన్నమైన అంశాలను విద్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. గణితము, సైన్స్ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చేసామని, చదువుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు నైపుణ్యం సాధించగలరని వివరించారు. ఈ జీవన నైపుణ్యంలోని సవాళ్లు భవిష్యత్తులో వారికి మంచి మార్గాన్ని చూపుతాయని, వివిధ రంగాల్లో రాణిస్తారని అన్నారు. లాభ నష్టాలను, ఉపాధి మార్గాలను వారు ఎంచుకునే నైపుణ్యాన్ని సాధిస్తారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని స్కూళ్లలోనూ లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెడతామని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ఈ ఏడాది ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో లైఫ్ స్కిల్ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయాన్ని సాధించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని, విద్యార్థులు మరిన్ని మెళకువలు నేర్చుకోవాలని ఆకాంక్షించారు. సహజసిద్ధమైన ఎరువుల తయారీ, వర్మీ కంపోస్ట్ ని కూడా వచ్చే ఏడాది ప్రారంభిస్తామని తెలిపారు. పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ చైర్మన్ సురేందర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ - 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**

**- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో తో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాల మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వరి వేయొద్దని హెచ్చరిస్తే తమ ప్రభుత్వం వరిని ప్రోత్సహించడంతోపాటు సన్న వడ్లను పండించే రైతుకు క్వింటాలకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి కుడి, కాల్వ ఎడమ కాలువలో నీటిపారుదల వ్యవస్థకు కృత నిశ్చయంతో ఉన్నామని తెలిపారు. నారాయణపూర్ జలాశయ పరిధిలో భూమి కోల్పోయిన వారికి త్వరలో నష్టపరిహారం జమ అవుతుందని అన్నారు. ప్రజల, రైతుల సంక్షేమ తమ ప్రభుత్వ ధ్యేయంగా చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. తాను విధుల్లో చేరేటప్పుడు 11 వేల భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్లో ఉండేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవోలు పరిష్కరించలేని




పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండంతల అప్పీలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం ॐ



**%రాయికల్, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సోమవారం రోజున ఉత్పత్తి దారుల సంఘం వారి ఆధ్వర్యంలో రైతులు కష్టపడి పండించిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ॐ%చైర్మన్ అత్తినేని శంకర్ కేంద్రాన్ని ప్రారంభించి ॐ% వారు రైతులతో మాట్లాడుతూ ॐ %ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..అదే విధంగా రైతులు దళారులను నమ్మి ధాన్యం అమ్మి మోసపోవద్దని అన్నారు ॐ% ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని తెలిపారు..అనంతరం ధాన్యాన్ని మ్యాచర్ ద్వారా పరిశీలించారు ॐ%ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ అత్తినేని శంకర్ , ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి – వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లు కొండపలుకుల రత్నాకర్ రావు, ఎంబారి వెంకటరెడ్డి, రాజలింగం, దేవేందర్ రావు, శంకర్, రాజారెడ్డి పాక్స్ సీఈఓ ఉపేందర్ రావు, రైతు సీఈఓ కొల్లూరి రాకేష్, రాజేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారూ.

# అయ్యా మాకు న్యాయం చేయండి

**ఎస్సీ కమిషన్ సభ్యులు**

**శ్రీవడ్డేపల్లి రామ్ చందర్ ని ఆశ్రయించిన, బాధితులు,**

**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి),ఏప్రిల్21:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భూమ్ నగర్ లో తమకు సంబంధించిన భూమిలో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు భూమి ఇల్లు, కబ్జా చేసి, తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, మాదిగ కులం పేరుతో బూతులు తిడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ గారికి బాధితులు ఫిర్యాదు చేశారు, సోమవారం ఎన్టీపీసీ గెస్ట్ హౌస్ లో, పెద్దపల్లి, బూమ్,నగర్ కు సంబంధించిన ఇల్లు భూమికి సంబంధించిన సమస్య విషయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మన్యంపల్లి యేసుమని, రాజ్యలక్ష్మి లు, సోమవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామ్ చందర్ ని కలిశారు,, పెద్దపల్లి భూమ్ నగర్ లో తమ, భర్తల కష్టార్జితంతో సర్వే నెంబర్ 668 లో కొనుగోలు చేసిన భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండతో, పెద్దపల్లికి చెందిన దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారి లు, జిల్లా కోర్టు నుండి హైకోర్టు వరకు మాకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ కోర్టు తీర్పులను కూడా ధిక్కరించి మమ్ములను మాదిగ లంజలు అంటూ కులం పేరుతో తిడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రామచందర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు, పెద్దపల్లి భూమ్ నగర్ లో 204o204 గజాలకు సంబంధించిన, భూమిపై కన్ను వేసిన కొంతమంది రాజకీయ నాయకులు తమ భూమిని కబ్జా చేయాలన్న దురుద్దేశంతో, దేవరకొండ సత్యనారాయణ దేవరకొండ నరసింహ చారి లను ఉసిగొలిపి మమ్ముల అనేక ఇబ్బందులకు మానసిక వేదనకు గురి చేస్తూ మాదిగ కులం పేరుతో అవమానపరుస్తూ మాదిగ లంజలు అంటూ, కులం పేరుతో తిడుతున్నారని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ దృష్టికి తీసుకువెళ్లారు, దీనిపై నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు సీరియస్ అయ్యారు, వారి వినతిపత్రాన్ని స్వీకరించి, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడుతానని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు, తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన తమకు సంబంధించిన భూమిలో సంబంధం లేని వ్యక్తులు కలుగ చేసుకొని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాదిగ కులం పేరుతో చెప్పరాని బూతులు కులం పేరుతో తిడుతున్నారని వారు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామ్ చందర్ కి ఫిర్యాదు చేశారు, వడ్డేపల్లి రామచందర్ సానుకూలంగా స్పందించారు, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు,కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై,ఎస్సీ మాదిగ కులం పేరుతో తిడుతూ బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెదిరింపులు హత్యాయత్నం తదితర చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీవడ్డేపల్లి రామచందర్ ని కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీకొంకూరి మధు , మాజీ జెడ్పిటిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లంక సదయ్య , రాష్ట్ర కార్యదర్శి మంథన లింగయ్య , జిల్లా కోకన్వీనర్ సంకన పల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాసంపల్లి కొండయ్య , దళిత నాయకులు కుక్క కనకరాజు , కుక్క మల్లేష్ , సతీష్ , తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో మహిళ మృతి

**కనగర్తిలో విషాదం**



**కొనరావుపేట: ఏప్రిల్.21(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో వంగపెల్లి రేఖ (35)గుండె పోటుతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి మృతురాలికి భర్త శంకర్ కుమారులు రోహిత్ సాత్విక్ ఉన్నారు.

# మూడవ రోజుకు చేరిన గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్

**-విజేతగా నిలిచిన గంగపుత్ర యువజన సేవా సంఘం- హోరా హోరిగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్**



**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్లో జరుగుతున్న గంగపుత్ర భీష్మ టోర్నమెంట్లో భాగంగా సోమవారం రోజున ఇబ్రహీంపట్నం టీం తో తలపడిన జగిత్యాల గంగపుత్ర యువజన సేవా సంఘం. తొలిత బ్యాటింగ్ చేసిన యువజన సేవా సంఘం నిర్ణత 10 ఓవర్లకు 110 రన్స్ చేశారు, ఇబ్రహీంపట్నం గెలుపుకు 111 రన్స్ చేయడంలో బ్యాటింగ్ మొదలుపెట్టి. 10 ఓవర్లకి 101 రన్స్ చేశారు.గంగపుత్ర యువజన సేవా సంఘం 9 రన్స్ తేడాతో ఇబ్రహీంపట్నం టీం పై గెలిచారు. విజయం సాధించిన గంగపుత్ర యువజన సేవా సంఘాన్ని అలాగే టీమ్ కెప్టెన్ నరేష్ వారి టీమ్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల తిరుపతి, ఆరుముళ్ల పవన్, పల్లికొండ తిరుపతి,బట్టు రాకేష్, బద్దెల గంగరాజు, పల్లికొండ రవి, ఆరుమూళ్ళ నర్సయ్య, చిట్యాల గంగరాజాం, కల్లెడ నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాను అడ్డుకోవాలి

**-ఆర్డీవోకు గంగపుత్రుల వినతిపత్రం- దీనిపై చర్యలు తీసుకోకపోతే హైడ్రాకు ఫిర్యాదు చేస్తాం**

**జగిత్యాలటౌన్,ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):**జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తా గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు తిమ్మాపూర్ శివారులో గల ఊర చెరువు మత్తడిని కొందరు కబ్జాదారులు మత్తడి కబ్జా చేస్తున్నారని అధికారులకు తెలుయజేసిన పట్టించుకోవడం లేదు ఇట్టి చెరువుల పైన మా యొక్క గంగపుత్రుల 500 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాం మాకు మా చెరువుల పైన మాకు హక్కు కల్పించి కబ్జాదారుల నుండి కాపాడాలి అని ఆర్డిఓ కి వినతిపత్రం అందజేసిన మత్స్యకారులు. ఈ కార్యక్రమంలో సిరికొండ సింగారావు, బింగి రాజశేఖర్, కొంద్ర ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మూల్యంగా జీవనాధారాల త్యాగమా

**- రాజాపూర్ ప్రజల ఆవేదనను న్యాయం ఎప్పుడు- చట్టాలను బేఖాతరు చేస్తూ సింగరేణి ఓసి-2 విస్తరణ**




**రామగిరి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగుండం-3 ఏరియాలోని రాజాపూర్ గ్రామం సింగరేణి ఓపెన్ కాస్ట్%-2 (రాజ%-2) ప్రాజెక్టు విస్తరణ వల్ల తీవ్ర అన్యాయానికి గురవుతోందనీ, గనికి 500 మీటర్ల దూరంలో ఉండటంతో, గనిలో బొగ్గు పేలుళ్ల శబ్దం, భూమి ప్రకంపనలు, గాలిలో పొగమంచు, ఇళ్లలో పగుళ్లు, ఇవన్నీ జీవితంలో భాగమయ్యి "గోడలకు వచ్చిన పగుళ్ల కంటే, మాకొచ్చిన అన్యాయపు గాయాలు పెద్దవి," అంటూ గ్రామస్థులు వారి ఆవేదనను వెల్లగక్కుతూ సోమవారం రాజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాతావరణ కాలుష్యం, శ్వాసకోశ వ్యాధులు, భద్రతలేమి -ఇవన్నీ తమా మానవ హక్కులకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసాత్మక ఘటనలేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి కోల్పోతున్న బాధ కంటే, తమను నేరస్థులుగా మలచిన తీరే మరింత బాధిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజాపూర్ 2009లోనే ప్రభావిత గ్రామంగా నమోదైనప్పటికీ, ఇప్పటివరకు గుర్తింపు రాకపోవడం వల్ల ఆర్ అండ్ ఆర్ (పునరావాసం, పునరనిర్మాణం) ప్యాకేజీలు వర్తించకుండానే ప్రాజెక్టు విస్తరణ జరుగుతోందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా 88 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం కోసం ఎంజాయ్మెంట్ సర్వే లేకుండా రద్దయిన 708 ఎకరాల అవార్డు ఆధారంగా వ్యవహరించడాన్ని గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. "ఇది చట్టాలను కించపరిచే కుట్ర" అని వారు ఆరోపిస్తున్నారు.

**ఒకే అధికారి, ఓకే స్థానంలో ఏడేళ్లు**

**ప్రశ్నించిన వారిపై కేసుల వరద :**

ఒకే ప్రాంతంలో ఏడేళ్లుగా పనిచేస్తున్న ఒక సింగరేణి అధికారిపై గ్రామస్థులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ప్రాజెక్టు విస్తరణపై ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి నిబంధన ప్రకారం మూడు సంవత్సరాల కంటే ఒకే స్థానంలో విధులు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికీ, వాటిని కాలరాస్తూ, అధికారి గత ఏడేళ్లలో 400కి పైగా సెలవులు వాడకుండానే పెండింగ్లో ఉంచడం, ఆయనను సంస్థ విధ్వంసకర ఏజెంటుగా ఎలా వాడుకుంటున్నదీ స్పష్టంగా చూపుతోందనీ విమర్శించారు. ఓసిపీ-2 గనికి సంబంధించిన పలు టెండర్లలో బినామీ కాంట్రాక్టర్ల పేర్లతో సంస్థ సొమ్మును దోచుకున్నాడని , ఇప్పటికే అతనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని, అలాంటి తప్పుడు అధికారి చేసిన ఫిర్యాదును ఏకపక్షంగా నమ్మకుండా, నిజ నిజాలు తెలుసుకొనీ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** చొప్పదండిమండలం రుక్మాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 3.25 కోట్లతో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలల నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రే విద్యాశాఖనుపర్యవేక్షిస్తుండటంతో ప్రతీ పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ, పిల్లలకు కడుపు నిండా భోజనం అందించాలని డైట్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కే జి బి వి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించారు: ఎంఈఓ



**చొప్పదండి ,ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):** రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రుచేంద్రమని క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించారని ఎంఈఓ శ్రీనివాస్ అభినందించారు. 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని సోమవారం పదవి విరమణ చేసిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎం ఈ ఓ మాట్లాడుతూ రుచేంద్రమని శాంతి స్వభావంతో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రంగన్న, శ్రీనివాసరావు, రాజయ్య, దామోదర్, రంగోజు శ్రీనివాస్, జ్యోతి, యశోద, పుష్పలత, ఇందిరా, సముద్రాల అంజయ్య, శ్రీవాణి, శారద, సురేందర్, మల్లికార్జున్, ఉమాదేవి, శాంతి, కిరణ్, హరిచరణ్, శ్రీనివాసరెడ్డి, వేణు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేది ఎన్నడో

**సర్పంచుల, ఎంపీటీసీల పదవి కాలం అయిపోయి 15 నెలలు,**

**ఎన్నికల ఊసే ఎత్తని కాంగ్రెస్ ప్రభుత్వం..**

**ముత్తారం మండల బి.ఆర్ఎస్ అధ్యక్షులు కిషన్ రెడ్డి..**



**ముత్తారం ఏప్రిల్ ,21(ప్రజాజ్యోతి):**ఓటమి బయంతోనే కాంగ్రెస్ ప్రబుత్వం స్థానిక ఏన్నికలు నిర్వయించడం లేదని బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి ఓక ప్రకటనలో అరోపించారు. దేశానికి పల్లేలు పట్టు కోమ్మలని మహత్మ గాందీ అన్నమాటలను కాంగ్రేష్ ప్రబుత్వం తూట్లు పోడుస్తుందని స్థానిక సంస్థల ఏన్నికలు నిర్వయించక పోవడం వల్లా కేంద్రం నుండి వచ్చే నిదులు రాక గ్రామాల అబివృద్దీ కుంటుపడుతుందని అన్నారు గ్రామాలలో జై బాపుజీ జైం బీం అంటు ప్రచారం చేసే కాంగ్రేస్ నాయకులకు పల్లేలో పరిస్థితులు కనపడటం లేదా అని ప్రశ్నించారు సర్పంచ్ లు ఉన్నప్పుడు కేంద్రం అబివృద్దీ జరిగినా పంచాయితీలను ఉత్తమ గ్రామ పంచాయితీలుగా ఏంపిక చేసి అవార్డ్ లు రివార్డులు ఇచ్చేవారని ఏన్నికల మేనిపేస్టోలో ఆరు గ్యారంటీలు ఓట్ల కొరకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుని సర్పంచ్ ల పదవి కాలం అయిపోయి 15 నేలలు పూర్తీ అయినాస్థానికసంస్థలఏన్నికలు నిర్వయించడానికి ప్రబుత్వం బయపడుతుందని కిషన్ రేడ్డి ఓక ప్రకటనలో పేర్కోన్నారు..